**కథ**

పార్వతమ్మ దూరంలో వున్న కొడుకు కోడళ్లను, కూతుళ్లు అల్లుళ్లను పిలిపించింది. ఆమె ఆరోగ్యం గురించి అందరికీ తెలుసు. కాబట్టి ఏం ముంచుకొచ్చిందో అనే భయంతో అందరూ పరుగెత్తుకుంటూ వచ్చేశారు.

ఏ మరణశయ్యపైన వుందోననుకున్న పార్వతమ్మ పెద్ద ముత్తయిదువుతనాన్ని మరింతగా పెంచుకుంటూ అందర్నీ ఆప్యాయంగా పలకరించి ఆహ్వానిస్తుంటే ఆశ్చర్యపోయినా, 'హమ్మయ్య' అనుకున్నారు.

ఇంతకీ ఎందుకు పిలిపించినట్టు?

# మమతల మలుపు

అందరిలోనూ అదే ప్రశ్న!

ఒక్కో సమయంలో, ఒక్కో రకంగా అందరూ ఆ ప్రశ్ననే అడిగేశారు. విషయమేమిటని ప్రకాశరావుగారినీ అడిగారు.

కానీ ఆయన చెప్పటం యిష్టం లేనట్టు మౌనంగా ఉండిపోయారు.

పార్వతమ్మ మాత్రం ''ఓ ముఖ్య విషయం మీ అందరికీ చెప్దామని పిలిపించాను. మీ అందరికీ యిబ్బంది కలిగించినందుకు, పెద్దదాన్ని ఇలా దాటిపోనీయండి'' అందామె నర్మగర్భంగా.

ఆమె మాట తీరుకు నొచ్చుకుంటూ అందరూ ఒకే విధంగా చెప్పారు. ''అసలు మేమే వచ్చి చూసిపోదామనుకుంటున్నాం. ఇంతలోనే మీ పిలుపు. భయపడిపోయాం'' అని.

ఆ రాత్రి ఆ యింట్లో పార్వతమ్మకు తప్ప ఎవరికీ నిద్రపట్టలేదు. అందరూ- ''ఏమిటా ముఖ్య విషయం?'' అనే ప్రశ్నతో వేగిపోయారు.

కూతుళ్లు, కోడళ్లు 'మా అందరికీ తలా 15 తులాల బంగారం ఇచ్చింది. తనూ వుంచుకుంది. కోడళ్లు, కూతుళ్లు అనే తేడా లేకుండా పసుపు కుంకుమ కింద కొంత ఆస్తిని ఇప్పించింది. పెద్దాయనతో పోరుపెట్టి కొడుకులకు ఆస్తి పంపకాలు చేయించింది. అల్లుళ్లను గౌరవిస్తూ, 'నా చివరి బహుమతి' అంటూ కొంత క్యాష్ యిచ్చింది. మనవళ్ల చదువుకు, మనవరాళ్ల పెళ్లిళ్లకు పేరుపేరున బ్యాంక్‌లో క్యాష్ జమ చేయించింది. మా దంపతుల ఖర్చుకంటూ కొంత ఉంచుకుంది. ఇక పంపకాల గురించి కానీ బాధ్యతలను తీర్చుకుండే విషయంలోకానీ ఆమెకు మిగిలిందేమీ లేదు. మరి యిక ముఖ్య విషయమేమిటి?

మర్నాడు భోజనాల తర్వాత పార్వతమ్మ అందర్నీ సమావేశపరిచింది. కుటుంబమంతా కుతూహలంగా కూర్చున్నారు. పార్వతమ్మ తన మనసులో మాట స్పష్టం చేసింది. గుండె బరువు తీర్చుకున్నట్టుగా 'హమ్మయ్య' అంటూ పడక కుర్చీలో వెనక్కి వాలింది. ప్రకాశరావుగారు దిండు సవరించారు. ఆమె ప్రకటించిన ఆ విషయానికి ఆ కుటుంబసభ్యులంతా నిశ్శబ్దంగా వుండిపోయారు.

తాము విన్నది నిజమేనా?

నాన్నకు మళ్లీ పెళ్లా?

ఈ వయసులో అమ్మ బతికుండగా?

ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.

ముక్కుమీద వేలేసుకోకపోయినా అటువంటి ఆశ్చర్యాన్నే ప్రదర్శించారు. వాళ్లందర్నీ వాళ్ల ఆశ్చర్యంలోనే వదిలేసి పార్వతమ్మ- కుర్చీలోంచి మెల్లగా లేచి తన గదిలోకి వెళ్లిపోయింది. ప్రకాశరావుగారు అనుసరించారు.

ఆ తర్వాత కొడుకులు కోడళ్లు, కూతుళ్లు అల్లుళ్లు ఆమె ఆ నిర్ణయం ఎందుకు తీసుకుందో అనే ఆలోచనతో బుర్రబద్దలు చేసుకున్నారు. చర్చించుకున్నారు. పెద్దాయన విషయంలో అభద్రతాభావం ఆమెలో ఈ నిర్ణయానికి అవకాశమిచ్చింది అని గ్రహించి, కొడుకులు కోడళ్లను, అల్లుళ్లు కూతుళ్లను ఆమె నిర్ణయాన్ని మార్చే పనికి పురికొల్పారు. అది తమకు నామోషీగా భావించారు. విడివిడిగా, కలసికట్టుగాను ఆమెతో మాట్లాడారు.

ఆఖరి ప్రయత్నంగా వారి గారాలబిడ్డ, కొత్తగా పెళ్లయి అత్తగారింటికి ఈమధ్యనే కాపురానికి వెళ్లిన వనజ దుఃఖపడుతూ ''అమ్మా! నీ నిర్ణయాన్ని మార్చుకోవా?'' అని చివరిసారిగా అర్థించింది. తండ్రి నిమిత్తమాత్రుడని, ఈ విషయంలో ఆయన మాట సాగనీయదని వనజ తెలుసుకుంది.

''లేదమ్మా! మార్చుకునేది నిర్ణయమెలా అవుతుందే తల్లీ!'' అంటూ కూతురి తలమీద చేయి వేసి నిమిరింది.

''చూడు తల్లీ! మా పట్ల నీకెంతో ప్రేమః వుందని నాకు తెలుసు. కూతురుగా యింతకాలం నాకు సేవ చేశావు. నా ఆయుష్షు తరిగిపోతున్నదని తెలిసే, మీ నాన్న పక్కన మరోసారి పీటల మీద కూర్చునే భాగ్యాన్ని కల్పించుకుని నిన్ను దానం చేసుకున్నాను. నాకు, నాన్నకు సేవ చేయటానికి నువ్వు సిద్ధమేనని నాకు తెలుసు. కానీ తల్లీ! జీవన క్రమం ఎప్పుడూ ఒకే రకంగా వుండదు. నా తర్వాత నాన్న ఒంటరివాడవుతారు. 'మేం అందరం లేమా అమ్మా! నాన్నను మేము కంటికి రెప్పలా చూసుకోమా? మా మీద ఆమాత్రం నమ్మకం లేదా' అని నీ మాట. అది బాహ్య ప్రపంచానికి సత్యం కానీ, అంతరంగికంగా నాన్న ఒంటరే. ఆయన ఆలోచనలు, ఒత్తిడులు, ఇబ్బందులు స్వేచ్ఛగా చెప్పుకోవటానికి భార్యను మించిన మంచి తోడు మరెవరూ లేరు.


భర్త మరణిస్తే స్త్రీ గుండె దిటవు చేసుకుని బిడ్డలను చూసుకుంటూ బతకగలుగుతుంది. గత జీవితాన్ని తలుచుకుంటూ ప్రస్తుతంలో బ్రతుకుతుంది. కానీ పురుషుడు పైకి గంభీరుడు. నీడనివ్వగల ధీమంతుడు. భరించేవాడు భర్త అంటారు కానీ, ఆ భారాన్ని, భావాన్ని వహించే శక్తినిచ్చేది కూడా భార్యే. నా భార్య అనే భావనే భర్తకు మానసిక బలాన్నిస్తుంది.

నా తర్వాత కూడా నాన్నలో ఎప్పటి చైతన్యం, ఉత్సాహం ఉండాలంటే నా స్థానాన్ని భర్తీ చేయగల మరో స్త్రీ ఉండాలి. అందుకే నేను మరణించే లోపు నాన్నకు పునర్వివాహం చేయాలనే నిర్ణయించుకున్నాను. అందుకు మీరందరూ కూడా సహకరించండి'' పార్వతమ్మ కంఠం బలహీనంగా వున్నప్పటికీ దృఢంగా ఉంది.

పార్వతమ్మ కోసం బత్తాయి రసం తీస్తూ ఆమె నిర్ణయాన్ని ముందే తెలిసిన ప్రకాశరావుగారు భార్య కోరికను కాదనలేని స్థితిలో బందీ అయ్యారు. తనతో జీవితం పంచుకున్న నాటి నుంచి నేటి వరకు తన ఇంటికి దీపమై వెలిగింది. కుటుంబానికంతటికీ తల్లో నాలికలా మెదిలింది. మొదట్లో ఆమె ప్రవేశాన్ని తన తల్లి, తండ్రి, కుటుంబం అంతా నిరాకరించినా, బాధించినా ఓర్పుగా తట్టుకుని అందర్నీ మెప్పించింది. తన గుండెల్లో గుడి కట్టుకుని కొలువుంది. ఈ దశలో ఆమె కోరికను వ్యతిరేకిస్తూ ఎంతో పోరాడారు. తన నుంచి విధి ఆమెను దూరం చేస్తుంటే, తన పదవిని యోగ్యురాలైన స్త్రీకి కట్టబెట్టి గద్దె దిగే మహాసామ్రాజ్ఞిలా నిష్క్రమించటానికి సిద్ధపడుతున్న ఆమె చివరి కోరికను తీర్చటం విద్యుక్తధర్మంగా భావించారు. తన జీవితం, మనసు, ఆశ అన్నీ తనవి కావు. సర్వం ఆమే. సర్వవ్యాప్తంగా వ్యాప్తమైంది తనలో. ఆమె కోరికలో కూడా తన క్షేమమే

అన్న ఆకాంక్ష స్పష్టమవుతుంటే రుత్తరుడ య్యారు ప్రకాశరావుగారు.

సన్నిహితుల్నీ స్నేహి తుల్నీ, ఒ ధువర్గాన్నీ ఈ వి సం ఆశ్చ ర్యంలో ముంచివే సింది. ఆరు నెలల క్రితమే మేరేజ్ డే అని వేడ ను పిల్లలం దరూ క చేశారు.



టంలో అహర్నిశలు తాపత్రయపడుతున్నది. తనకు ఫలానా అని ముందు తోస్తే వాళ్లని ఒప్పించటం తర్వాత సంగతి. ఆమె తాపత్రయానికి ఆమెను వదిలేసి భార్యకు సేవ చేయడమే జీవిత ధ్యేయమేమో అన్నట్టుగా ప్రకాశరావుగారు ప్రవర్తిస్తుంటే పార్వతమ్మ తన బాధ్యత మరింత పెరిగినట్టుగా భావించింది. కేవలం ఆస్తికోసం కాక అభిమానంతో వచ్చేవారెవరుంటారు? ఈ వయసులో!

ఎవరితోటైనా ప్రయత్నం చేయిస్తే, వాళ్లలో స్వార్థం ప్రవేశించి చిక్కులు తీసుకురావచ్చు. అందుకే తనకు తెలిసిన వారిలో, పరిచయమున్నవారిలో, చూసిన వారిలో ఎవరు అందుకు తగినవారు అని గుర్తు చేసుకోవడం ప్రారంభించింది. అలా ఎవరూ లేకపోతే బయటి ప్రయత్నం తప్పదను కుంది.

ఆది దంపతుల్లా వున్నారని మెచ్చుక న్నం. ఇంత లోనే ఆమెకింత ముంచుకొస్తుంద ఎవరమైనా ఊహించామా? అయినా ఆమెకి ం కోరిక. హాయిగా పునిస్త్రీగా వెళ్లిపోక. పార్వ మ్మ భర్తను పెళ్లిచేసుకోమంటే మాత్రం, ఆ మ లాయనకు వుండొద్దూ బుద్ధీ? ఏభయ్యో పడిలే తిరిగి పెళ్లి కొడుకవుతాడా? మనవలు, మన ళ్లను ఎత్తుకుని. ఇన్నాళ్ల కాపురంలో ఆయన ఆ కామాత్రం నచ్చచెప్పలేడా? మారేజ్ డే నాడు ఆ మీద ఎన్ని జోక్స్ వేశాడు?

ఆ...! ఎంతయినా మగాడు వ ాడే. అటు భార్య పాడెక్కితే ఇటు పిల్లకోసం చూసుకుంటాడు మగాడు. అయినా ఆ వయస ాడికి జోడు ఎక్కడ దొరుకుతుంది?

ఇలా రకరకాలుగా వ్యాఖ్యాని ుకున్నారు. ఒకరో, ఇద్దరో పార్వతమ్మ ఆలోచ ను సమర్థించారు.

పార్వతమ్మ భర్తకు తగిన జోడు నిర్ణయించ

చివరికి ఆమె ఆలోచనల్లో మెరిసింది 'వరబాల'. తన చిన్ననాటి స్నేహితురాలు, సహాధ్యాయి. తల్లిదండ్రుల బీదరికం బయటపడకుండా ఒద్దికగా, మర్యాదగా మసులుకుంటూ, ఇంటికి పెద్దపిల్ల అంటే ఇలా ఉండాలి అనుకునేలా ప్రవర్తించేది. తమ్ముడు, చెల్లెళ్లు ఇంటి పరిస్థితిని అవగాహన చేసుకోలేక కోరికలు కోరుకుంటుంటే బుజ్జగించి, మరో తల్లిలా నచ్చచెప్తూ తల్లిదండ్రుల భారాన్ని తీర్చేది. కష్టాన్ని బయటపెట్టుకోకూడదని, మన మీద యితరులు జాలిపడేలా ప్రవర్తించకూడదని మంచిని నేర్పేది. అంత సంచితనం వున్న వరబాల తన స్నేహితురాలంటే, అప్పుడు ఇప్పుడు ఎంతో గర్వపడుతుంది పార్వతమ్మ. తన తమ్ముడి, చెల్లెళ్ల ఫీజుకోసం సేల్స్‌గర్ల్‌గా పనిచేసి, మిషన్ కుట్టి ఫీజు కట్టేదేకాని ఎవరి సహాయాన్నీ

**డా.వి.వాణీ ప్రసాద్**

తీసుకునేది కాదు. ఇంటికి పెద్ద ఆడపిల్లలా కాకుండా మగపిల్లవాడిలా ఆదుకుంటుంటే తండ్రి ప్రేమను, అభిమానాన్ని మాటల్లో వ్యక్తం చేయలేక ఆమె శిరసుపై చేయి వుంచి ఆశీర్వదించేవాడు. తనకు అన్ని విషయాల్లోను చేదోడు, వాదోడుగా వుండే కూతురుని చూసుకుని సంతోషంతో కన్నీ త్తుకునేది తల్లి.

పై చదువు చదివి, మంచి ఉద్యోగంతో తండ్రికి మరో రెక్క కావాలనుకున్న వరబాలకు తండ్రి గుండెపోటుతో మరణించడం అశనిపాతమైంది. అనుకోని ఈ దుర్గతికి ఆ కుటుంబమంతా సెను ప్రవాహంలో కొట్టుకుపోతున్నట్టుగా ఊపిరి తీసుకోలేకపోయింది. విలవిలలాడారు.

ఆ పరిస్థితుల్లో తల్లికి, తమ్ముడికి, చెల్లెళ్లకు ధైర్యం చెబుతూ కుటుంబ భారాన్ని భుజాలకెత్తుకుంది వరబాల. పై చదువు ప్రసక్తిని మానుకుని, దుఃఖాన్ని దిగమింగి ఉద్యోగంలో చేరింది. తమ్ముడి, చెల్లెళ్ల చదువు ఆగిపోకుండా చూసింది. కుటుంబాన్ని మగవాడు నడిపించినంత సజావుగా

నడిపించింది. వరబాల పెళ్లి గురించి, ఆ భవి ష్యత్తు గురించి తల్లి బెంగపడుతుంటే సమ నప రిచింది. వరబాలకు తెలుసు తాను కొవ్ త్తిలా కరిగిపోవాలని. ఆమె అంతరంగమేమిటో, ఆమె ఆలోచన ఏమిటో ఆమెకు మాత్రమే తె సు. అందుకు దిటవుగానే నిలబడింది.

పాత చిన్న పెంకుటిల్లు అమ్మేసి ఒక చెల్లె పెళ్లి చేసింది. అనాధాశ్రమంలో పెరిగినప్పటికీ వి వం తుడు, ఉద్యోగి, సహృదయుడైన ఒక వ్య తన మరో చెల్లెలంటే యిష్టపడడం గ్రహించి ఆమె అంగీకారంతో వివాహం జరిపించి బాధ తను తీర్చుకుంది. తమ్ముడి మంచి చదువుకోసం ను క్లుప్తంగా, పొదుపుగా గడుపుతూ సంసారం పిం చింది. ఇవన్నీ నెరవేర్చేటప్పటికి ఆమెకు వ సు ముదిరి ప్రౌఢగా మారిపోయింది. తన

## పేరులో ఏము ది?

**సినీతారలు కొన్ని సినిమాల తరువాత త పేర్లని మార్చుకుంటుం టారు. అయితే రవీనాటాండన్ మాత్రం తన , తండ్రి పెట్టిన పేరుని మార్చుకోవడానికి ససేమిరా అంటోంది. తల్లి ణ, తండ్రి రవి తమ పేర్లు కలిసేలా రవీనాటాండన్ అని పే పెట్టారు. 'మా పేరెంట్స్ పెట్టిన పేరు అంటే నాకెంతో ష్టం. ఆ పేరుతోనే నేను పిలిపించుకుంటాను' అంట దామె. నిజమే కదా!**

సంపాదనను చెల్లెళ్ల రాకపోకలు, పురుళ్లు, పండగలకి వెచ్చిస్తుంది.

అలా వరబాల జీవితం బాధ్యతల ఒరవడిలో కొట్టు కుపోతున్నప్పటికీ అందులోనే ఆనందించే ఆమె వ్యక్తిత్వానికి పార్వ తమ్మ సంతోషించేది. ఎన్నోసార్లు తనను చూడడానికి వచ్చింది. తనకు జబ్బు చేసిందని, అది తనను తీసుకుపో తుందని తెలిసి దుఃఖపడింది. స్నేహితురా లుగా ధైర్యమూ చెప్పింది. వేదాంతదృష్టిని, విశాలతత్వాన్ని కలిగించింది. ఆ 'బాల' తన సమస్యకు పరిష్కారాన్నిచ్చే 'వరాల బాల'గా పార్వతమ్మ హృదయంలో మెరి సింది. వరబాల గురించి భర్త ప్రకాశరా వుకు కొంత తెలిసినప్పటికీ, ఆమె గురిం చిన పూర్తి వివరం, వ్యక్తిత్వం తెలిపి ఆమె అంగీకరిస్తే ఆమే మీ కాబోయే భార్య అని తెలిపింది.

వరబాలను పిలిపించింది పార్వతమ్మ. తా వివరంగా చెప్పి, నువ్వే వారికి భార్య కావాలి ని నిర్ణయించేసింది.

వరబాల అంతా నిదానంగా వింది.

''పార్వతీ! చావుపుట్టుకలు మన చేతిలోని కావు. భార్యాభర్తలలో ఒకరు ముందు, ఒకరు తర్వాత ఈ ప్రపంచాన్ని విడిచివెళ్లిపోతూనే ఉంటారు. ఎక్కడో ఇద్దరూ ఒకేసారి చనిపోవటం జరుగుతుంది. ఎంతోమంది స్త్రీలు తాము పుని స్త్రీగా పోవాలని వ్రతాలు చేస్తారు. కానీ నీ ఆలోచన మరో రకంగా వుంది. భిన్నంగా వుంది. ఎక్కువగా కూడా ఆలోచిస్తున్నావేమో!'' అన్నది.

''ఔనే, నేను ఎక్కువగానే ఆలోచిస్తున్నాను. నీకు తెలియందేముంది? ఆరోజాయన నా మెళ్లో ఆ మూడుముళ్లు ఏ పరిస్థితిలో వేశారో? బ్యాంకు నుంచి కట్నం డబ్బు తెస్తున్న నాన్నకు యాక్సిడెం టయి అక్కడికక్కడే చనిపోతే, ఆ డబ్బు పోయి, ఆ పెళ్లి కూడా చెడిపోతే వారు- మావారు- నాన్న ఆఫీసులోనే పనిచేస్తూ మా గురించి అంతా తెలిసిన ఆయన మంచి మనసుతో నా మెళ్లో తాళి కట్టలేదూ! మోడు కావాల్సిన నా



బ్రతుకులో బంగారు పూలు పూయించారు. కాళ్ల పారాణికి సార్థకత కలిగించారు. పెళ్లినాడు నా నుదుట కల్యాణ తిలకానికి అదృష్టం కలిగించారు. అటువంటి నా భర్త భావి జీవితాన్ని గురించి ఆలో చించటం తప్పా? అది ఎక్కువ ఆలోచనా? చెప్పవే!'' ఆవేశంగా అడిగింది పార్వతమ్మ. ''అంతేకాదు బాలా! అందుకు నువ్వే తగిన దానివి. నన్నీ వ్యధ నుంచి కాపాడవూ'' బేలగా అడి గింది పార్వతమ్మ.

''పిచ్చి పార్వతీ! సేవ చేయటానికి పెళ్లే చేసుకో వాలా? నువ్వు కోరినట్టే నీ భర్తకు అన్ని సేవలు చేస్తాను, సరేనా?'' అంది వరబాల.

''బాలా! నా భర్త ఇప్పుడు నీ సేవల కోసం ఎదురుచూస్తున్నాడనుకుంటున్నావా? ఆయన చాలా ఆరోగ్యవంతుడు. హుషారుగా వుంటారు. మా ఇద్దరి మధ్య అయిదేళ్లే తేడా. అయినా నేనిలా అయిపోయానో చూడు'' నీరసంగా నవ్వుతూ అంది పార్వతమ్మ. ''అటువంటి వ్యక్తి ఇంకా చాలా సంవత్సరాలు ఆరోగ్యంగా వుండగలరు'' అంది మళ్లీ.

''మరింకేమిటి నీ బాధ?'' నవ్వుతూ అడి గింది బాల.

''ఏం? నీకు ఎగతాళిగా వుందా? ఆయనకు శక్తి ఉడిగిన వయసులో నీవొచ్చి సేవచేస్తే అది నర్స్ చేసే పనిగా వుంటుందే కాని, ఒక భార్య భర్తకు అనురాగంతో చేసే సేవలా ఉండదు. మనసును పంచుకున్న మనిషి చేసే సేవలా ఉండదు. నువ్వు ఆయనకు భార్యగా కావాలంటున్నానేగాని నర్సుగా కాదే. నేనుండగానే మీరిద్దరూ భార్యాభర్తలు కావాలి. ఆయన నాకు ప్రసాదించిన సౌభాగ్యం నాతోనే ముగిసిపోకూడదని, అది మరో స్త్రీకి పంచాలని, ఆ స్త్రీవి నువ్వే కావాలని నా ఆశ, తపన''

ఉద్వేగంతో అంటూ ఆయాసపడింది పార్వతమ్మ.

''ఎందుకంత ఆవేశం? ఏదో ముంచుకు పోతున్నట్టు. నిదానంగా మాట్లాడు.'' గుండె మీద చేయివేసి నిమురుతూ అంది బాల.

''వయసుడిగిన తర్వాత నర్సుగా నువ్వే రావాలని లేదు. ఎవరో ఒకరు జీతానికి దొరుకుతారు. అదికాదు నేను కోరు కునేది. మీ వివాహం ఇప్పుడే జరిగి పోతే ఆ సంతోషాన్ని పంచుకోవచ్చు. వివాహం కాకుండా ఇది సాధ్యం కాదు. ఎందు కంటే నిన్ను, వారిని ఈ లోకం నిందిస్తుంది కాబట్టి. మీరిద్దరూ నా వాళ్లు. మిమ్మల్ని అటువంటి అపవాదుకు గురి కానివ్వను బాలా! నా సంతానం కూడా నోరెత్తటా

నికి వీలులేని పరిస్థితి కలుగుతుంది మెల్లగా ఊపిరి పీల్చుకుంటూ అంది పార్వతమ్మ.

''ఔను, పార్వతీ! నీ పిల్లలు పెద్దవాళ్లు. వాళ్లు ఈ విషయానికి సహజంగానే వ్యతిరేకంగా వుంటారు. ఆస్తి కోసమే వచ్చానని కూడా అనుకుంటారు''

''అందుకే బాలా! ఆస్తి పంపకాలు చేయించేశాను. ఎవరికివ్వదల్చుకుంది వారికిచ్చేశాను. నా బంగారానికి, మా ఇద్దరి పేర వున్న ఆస్తికి మళ్లీ మీ ఇద్దరూ వారసులు. నీ పేరున కూడా ప్రత్యేకంగా రాయిస్తాను'''' నచ్చచెప్తున్నట్లుగా అంది పార్వతమ్మ.

''ఆస్తులు, బంగారాలు కాదే పార్వతీ! నా గురించి నాకెప్పుడూ బెంగలేదు. ఒకవేళ నాకే మృత్యువు ముందుగా ముంచుకొస్తే నీ కోరిక నెరవేరదేమోనే...''

''ఛ... అపశకునం మాటలూ నువ్వూ. నువ్వే

## కొత్త అవతారం

**'అమ్మాయే సన్నగా అరనవ్వే నవ్వి...' అంటూ కుర్రకారు పాడుకునే అందం భూమికది. 'ఖుషి', 'స్నేహమంటే ఇదేరా!', 'వాసు' చిత్రాల తరువాత హిందీలో సల్మాన్‌ఖాన్ సరసన నటిస్తోంది అమ్మడు. తమిళంలో'సేతు'ని తెలుగులో 'శేషు'గా నిర్మించిన సంగతి విదితమే. ఇదే చిత్రాన్ని ఇప్పుడు సతీష్‌కౌశిక్ దర్శకత్వంలో హిందీలో తీస్తున్నారు. ఈ చిత్రంలో భూమిక తన అందాలతో హిందీ ప్రేక్షకుల గుండెల్లో గుబులు పుట్టించనుంది.**



ప్పుడూ సౌభాగ్యవతిగా, ఆరోగ్యంగానే వుంటావు. ఉండాలి కూడా. నీ మంచితనం ఎప్పుడూ ఊరికే పోదు బాలా!

ఒకవేళ నువ్వన్నదే నిజమైతే మంచి భర్తగా, ఉన్నత వ్యక్తిగా ఆయనే నీకు సేవ చేస్తారు. ప్రేమ, బాధ్యతలు నిలుపుకునే విషయంలో ఆయన ఎప్పుడూ వెనుకంజ వేయరు బాలా!'' ఆవేదనగా అంది పార్వతమ్మ.

''బాగుందే, నువ్వేమో ఆయనకోసం నన్ను తీసుకొచ్చుకుంటానంటావు. మళ్లీ ఆయనే నా సేవ చేస్తారంటావు. బాగుందే, చాలా బాగుంది'' నవ్వు దాచుకుంటూ అంది వరబాల.

''ఔను బాలా! ఆయన స్వేచ్ఛారంగా వుండడం కోసం, చివరి రోజుల్లో కూడా ప్రశాంతంగా వుండడం కోసం నా ప్రయత్నం నేను చేస్తున్నాను. విధి వక్రించినా నువ్వు సౌభాగ్యవతిగానే ఉండొచ్చు. నీ మెడలో మాంగల్యం వేయిస్తాను. ఆయనకు భార్యను చేస్తాను. అంతేకాని, అది నీకు గుదిబండ కానివ్వను.

పునిస్త్రీగా వుండే హక్కు నీకెప్పటికీ...జన్మతః ఉంది బాలా! ఈ వయసులో వివాహం నీకు సౌభాగ్యాన్ని ఇవ్వటానికేగానీ ప్రతిబంధకం కావటానికి కాదు. ఈ కుటుంబం నిన్ను ఆదరించి, గౌరవిస్తే యిక్కడే వుండొచ్చు. లేదా నీ పేరున పెట్టిన ఆస్తితో నీ యిష్టం వచ్చిన చోటికి, ఘనశ్శాంతిగా వుండే చోటుకి వెళ్లిపోవచ్చు'' ఆర్తితో అంది పార్వతమ్మ.

అవాక్కయిపోయింది వరబాల పార్వతమ్మ విశాల భావాలకి. ఇంతటి సంపూర్ణ మానవత్వం సంతరించుకున్న తన స్నేహితురాలికి మనసులోనే అంజలి ఘటించింది వరబాల.

ఆ సందర్భంలో మనసు లోతుల్లోకి నెట్టివేసిన నిజాన్ని జ్ఞాపకం చేసుకుంది వరబాల.

పార్వతీ! నీ భర్త మంచితనం గురించి నువ్వు నాకు ప్రత్యేకంగా చెప్పక్కరలేదు. నీ భర్త ఎంతటి ఉన్నత వ్యక్తిత్వం గలవాడో నీ పెళ్లిలోనే గ్రహించాను.

విచిత్రంగా ఆనాడే నా మనసు కూడా అతనిపైనే లగ్నమయింది. కానీ... అతను నా ప్రియస్నేహితురాలి భర్త అన్న వివేకం నాలో కలిగిన ఆ భావాన్ని ఒక మూలకు నెట్టివేసింది. నీ స్త్రీత్వానికి ముత్తయిదువుతనాన్నిచ్చే పసుపుగా ప్రకాశరావుగారు నీ స్వచ్ఛమైన హృదయంలో కలిసిపోయి అరుణంగా మారి రాగరంజితం చేస్తూ పారాణిగా వెలుగుతున్నారు. పాపిట సిందూరంగా నిలుస్తున్నారు.

ఆనాడే తాను మెరుస్తూ నిన్ను మెరిపిస్తారు అన్న ధైర్యం నాలో కుదురుకుంది.

ఆ నీ సౌభాగ్యాన్ని నాకూ భాగంగా, భాగ్యంగా యిస్తానంటే అంతకంటే పెన్నిధి ఈ జీవితంలో ఏముంటుంది పార్వతీ? కానీ నవవధువుగా నీ భర్త పక్కన ఈ వయసులో పెళ్లిపీటలపై కూర్చోలేను పార్వతీ! నీ కోరిక ప్రకారం సింపుల్ మారేజ్ ద్వారా నీ భర్త పక్కన భార్యగా తరిస్తాను. నువ్వు నాకు వరమివ్వాలి బాలా అన్నావుగాని నువ్వే నాకు పార్వతీదేవిలా సుమంగళీత్వాన్ని ప్రసాదిస్తున్నావు. మోడువారిన హృదయానికి, జీవితానికి పన్నీటి జల్లును ప్రాణంగా ఇస్తున్నావు. జీవన ప్రయాణం మధ్యలో యీ జీవితానికి మరో మంచి మలుపును సమకూర్చావు.

దాంపత్యపు గుబాళింపును అనుభవానికి తెస్తున్నావు- కృతజ్ఞతతో అనుకుంది బాల.

వయసు ముదిరినా, విడిపోని వసంతపు వాసన వరబాల పెదవులపై చిరుదరహాసంగా చిన్నగా విచ్చుకుంది.

ఆ చిరునవ్వే తనకిచ్చిన సమాధానంగా పార్వతమ్మ- వరబాల చేతుల నందుకుంది. కళ్లకద్దుకుంది. అభయహస్తాలను వదలను అన్నట్టుగా హృదయం మీదకి చేర్చుకుంది. తృప్తిగా కళ్లుమూసుకుంది. తన భర్త, బాల పసుపు-పారాణిలా నిలిచిపోతారనుకుంటే... ఆ సుందర దృశ్యం సజీవంగా ఊహల్లో కదులుతుంటే- తన హృదయం మీదున్న బాల చేతుల్ని గట్టిగా పట్టుకుని అలాగే వుండిపోయింది పార్వతమ్మ.

కళ్లు విప్పి స్నేహితురాలు ఏం మాట్లాడుతుందా అని నిరీక్షిస్తూ అలాగే కూర్చుండిపోయింది వరబాల.

✪